క్లుప్తంగా

ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం



మంత్రి వేణుగోపాలకృష్ణను ఆహ్వానిస్తున్న నాయుడు తదితరులు

పెదగంట్యాడ: ఈ నెల 24న నెహ్రూపార్క్‌లో నిర్వహించనున్న యాత, శెట్టిబలిజ, గౌడ, ఈడిగ సంక్షేమ సంఘం, గీత ఉప కులాల ఆత్మీయ సమ్మేళనానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణను ఆహ్వానించినట్లు సంఘం నాయకుడు చెల్లిబోయిన నాయుడు తెలిపారు. మంత్రితో పాటు రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, రాజ్యసభ మాజీ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్ర బోస్ తదితరులను ఆహ్వానించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో నెల్లి సాధూరావు, గొంతు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో సేవలు

పెదగంట్యాడ: వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా 77వ వార్డు దేవాడ పీహెచ్‌సీ పరిధిలోని నమ్మిదొడ్డి జంక్షన్‌లో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. దేవాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రదీప్ రాజా ఆధ్వర్యంలో వైద్యులు రోగులను పరీక్షించి, మందులు అందజేశారు. పీఎంఎంవీవైలో లబ్ధిదారులను గుర్తించారు.రోగులకు మందులు అందజేశారు. వికసిత భారత్ సంకల్ప యాత్రపై బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ప్రతిజ్ఞ చేశారు. జీవీఎంసీ ఏపీడీ రాము, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'జిందాల్‌తో ఒప్పందం దుర్మార్గం'

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం జిందాల్‌తో ఒప్పందం చేసుకోవడం దుర్మార్గమని స్టీల్ సీఐటీయూ గౌరవాధ్యక్షుడు జె.అయోధ్యరామ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీ పెద్దల ఆదేశాల మేరకు ఈ నెల 16న వర్చువల్‌గా డైరెక్టర్లతో సమావేశం నిర్వహించి, 18న ఉక్కు పరిపాలన భవనంలో ఒప్పందం చేశారని తెలిపారు.

అగనంపూడి: ఆర్ఐఎన్ఎల్ జిందాల్ యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నట్టు వార్తలు వస్తున్నాయని, అదే నిజమైతే 32 మంది త్యాగధనుల త్యాగానికి అర్థం లేదని ఐబీఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త డి.వ్యాసశర్మ ప్రకటనలో పేర్కొన్నారు. బీజేపీ నాయకులు ఎన్నికల ముందు వారి అసలు రంగు బైటపెట్టుకున్నారని ఆరోపించారు.

గోల్డ్, సిల్వర్ కాయిన్ల పునరుద్ధరణకు వినతి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఇటీవల నిలిపివేసిన గోల్డ్ కాయిన్, సిల్వర్ కాయిన్‌లను పునరుద్ధరించాలని స్టీల్ ఐఎన్‌టీయూసీ నాయకులు కోరారు. ఈ మేరకు సీఎండీ అతుల్ భట్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. యూనియన్ నాయకులు కారు రమణ, బి.ఎస్.రాజు, రమణమూర్తి, బీఎంకె నాయక్, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి , చిత్రంలో ఉరుకూటి చందు

పెదగంట్యాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తోందంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషే కారణమని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని 74వ వార్డు దయాల్‌నగర్-4 సచివాలయ పరిధిలో కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమన్నారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్ సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు(చందు) మాట్లాడుతూ సంక్షేమ సారథి జగన్‌కు ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. ముందుగా వారు పార్టీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలో 25 కోట్ల 26 లక్షల 48 వేల 703 రూపాయలతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించే డిజిటల్ బోర్డును ప్రారంభించారు.పార్టీ మండల అధ్యక్షుడు రాజాన వెంకటరావు, బొడ్డు గోవింద్, నాయు డు, లోకేష్, రామలక్ష్మి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

86వ వార్డులో..

కూర్మన్నపాలెం: 86వ వార్డు డాక్‌యార్డ్‌కాలనీ సచివా లయ పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు పాల్గొన్నారు. సచివాలయ పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని సూచించే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. పార్టీ నాయకులు రామచంద్రరాజు, బొడ్డ గోవింద్, నాయకులు శ్రీనివా స్, పట్నాయక్, సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం

- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

పెదగంట్యాడ: అందరం సమన్వయంతో పని చేసి, గాజువాకలో వైఎస్సార్‌సీపీ జెండాను మళ్లీ రెపరెపలాడించాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కోరారు. అసమ్మతి, వర్గ విభేదాలు లేకుండా పార్టీ సూచించిన వ్యక్తి కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. స్థానిక బీసీ రోడ్డులోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సూచించిన వ్యక్తిని గెలిపించాల్సిన గురుతర బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. అనంతరం సీఎం జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్లు, కార్యకర్తలకు విశాఖ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఐడెంటిటీ కార్డులు అందజేశారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకూటి చందు, పార్టీ మండల అధ్యక్షులు రాజాన వెంకటరావు, ఎండీ గౌస్, బొడ్డ గోవింద్, పూర్ణానందశర్మ, డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, కార్పొరేటర్లు రాజాన రామారావు, ఇమ్రాన్, భూపతిరాజు సుజాత, బొడ్డు నర్సింహపాత్రుడు, నాయకులు ఇల్లపు ప్రసాద్, ధర్మాల శ్రీను, వాసు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

'రంగోత్సవ్'లో మెరిశారు

చిత్రలేఖనంలో గాజువాక హైస్కూల్ విద్యార్థులకు పతకాలు



పతకాలు, సర్టిఫికెట్లతో విద్యార్థులు

గాజువాక : రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ముంబై-2023 పేరిట ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో గాజువాక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించారు. ఈ పోటీల్లో 180 మంది విద్యార్థులు పాల్గొనగా, ఒక విద్యార్థికి జాతీయ స్థాయిలో నాలుగో స్థానం లభించింది. 25 మంది విద్యార్థులు బంగారు పతకాలను, ఇద్దరు విద్యార్థులు ట్రోఫీలు, మరో ఇద్దరు విద్యార్థులు కన్సొలేషన్ బహుమతులను సొంతం చేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.వి జయ ప్రశాంతికి లీడర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు, చిత్రకళ ఉపాధ్యాయుడు భావనారుషికి కళాభూషణ్ అవార్డు లభించాయి. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయిని పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర కురియన్.. ఆడారి తులసీరావు

- ఆయన సేవలు చిరస్మరణీయం
- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ పూజలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఆడారి

అక్కిరెడ్డిపాలెం: ఆంధ్రప్రదేశ్ క్షీర విప్లవ పితామహుడు, ఆంధ్ర కురియన్, పాడి రైతుల పెన్నిధి ఆడారి తులసీరావు అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. 35 సంవత్సరాలు ఏకధాటిగా విశాఖ డెయిరీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆయన భౌతికంగా మన మధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారన్నారు. డెయిరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆడారి తులసీరావు 15 అడుగుల కాంస్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాడి రైతుల జీవితాలలో వెలుగు నింపిన విశాఖ డెయిరీ సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, డెయిరీ బోర్డు డైరెక్టర్లు, ఉమ్మడి జిల్లాల్లోని పాల సంస్థల అధ్యక్షులు, పాల కవర్గాలు, పాడి రైతులు, తులసీరావు అభిమానులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



ఆరోగ్యశ్రీ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక : వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం పేదలందరికీ వరం అని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఆరోగ్య శ్రీ కొత్త కార్డులను లబ్ధిదారులకు ఆయన చేతులమీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం విస్తృతిని పెంచడంతో పాటు వైద్య ఖర్చుల మొత్తాన్ని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారన్నారు. దేశంలోనే ఇది అత్యంత అద్భుతమైన విషయమని, ఇలాంటి సాహసం దేశంలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేయలేదని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు, జెడ్సీ పి.సింహాచలం, ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్, కార్పొరేటర్లు రాజాన రామారావు, బొడ్డు నర్సింహపాత్రుడు, నాయకులు సిరట్ల శ్రీనివాస్, పల్లా చినతల్లి, దొడ్డి రమణ, రెడ్డి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

1042వ రోజుకు 'ఉక్కు' రిలే దీక్షలు

కూర్మన్నపాలెం : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1042వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

త్వరలో రైతుబజారు పనులు ప్రారంభం



స్థలాన్ని పరిశీలిస్తున్న ఏడీ యాసిన్, పూర్ణ

అగనంపూడి: అగనంపూడిలో రైతు బజారు ఏర్పాటు చేసేందుకు కొద్ది రోజుల్లో పనులు ప్రారంభించనున్నామని జిల్లా మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.కె.యాసిన్ తెలిపారు. అగనంపూడిలో రైతు బజారు కోసం కేటాయించిన స్థలాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. వ్యాపారుల దుకాణాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలి, పార్కింగ్ స్థలం తదితర అంశాలు పరిశీలించారు. స్థలంలో చెట్లు, ముళ్ల పొదల తొలగింపు చర్యలు చేపట్టనున్నామన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ జి.పూర్ణానందశర్మ , జిల్లా మార్కెటింగ్ శాఖ డీఈఈ పి.నాగరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్యాన్సర్ ఆస్పత్రి రహదారి విస్తరణకు శంకుస్థాపన



రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి

అగనంపూడి: జాతీయ రహదారి ఇ.మర్రిపాలెం కూడలి నుంచి ఫార్మాసిటీ కాలనీ ముఖ ద్వారం వరకు హోమీబాబా క్యాన్సర్ ఆస్పత్రి రహదారి విస్తరణకు రెండో విడత నిధులు విడుదల అయ్యాయని 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి తెలిపారు. ఆమె మాట్లాడుతూ హోమీ బాబా క్యాన్సర్ ఆస్పత్రి రహదారి ఇరుగ్గా ఉండడంతో ఫార్మాసిటీ కాలనీవాసులతో పాటు క్యాన్సర్‌ఆస్పత్రికి వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని జీవీఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడంతో మొదటి విడత రూ.21 లక్షలతో మీటన్నర వెడల్పులో విస్తరించారని, రెండో విడత పనుల కోసం మరో రూ.32 లక్షలు విడుదల అయ్యాయని తెలిపారు. జేసీఎస్-2 కోఆర్డినేటర్ ఇల్లపు ప్రసాద్, నాయకులు గొల్లవిల్లి పైడిరాజు, ఇల్లపు వాసు, చినబ్బాయి, ఆస్పత్రి హెచ్ఆర్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అక్కిరెడ్డిపాలెం: ఆటోనగర్ పారిశ్రామిక వేత్తలు క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి వాసీవా భవనంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్స్‌తో పాటు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాస్టర్ రాజ్ కుమార్ పారిశ్రామిక వేత్తలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఐలా కమిషనర్ జయచంద్ర, వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్, ఐలా ప్రధాన కార్యదర్శి చీకటి సత్యనారాయణ, వాసీవా మాజీ కార్యదర్శి డి.వినోద్, ఐలా మాజీ చైర్మన్ శేషగిరిరావు, పారిశ్రామిక వేత్త జాకబ్, నత్తల ప్రశాంత్ కుమార్, సత్యబాబు పాల్గొన్నారు.